



**మధ్యాహ్నం రెండు గంటలు.**

**వైశాఖ మాసానికి పట్టం కట్టుకుని ఏకఛ్ఛత్రాధిపత్యంగా, నిర్విఘ్నంగా పరిపాలిస్తున్నాడు సూర్యుడు. వేడిగాడ్పుల గాడ్పులు వీస్తూ ప్రాణికోటిని శిక్షిస్తోంది — ఎండ.**

సామాన్యుడు తల్చుకోవటానికి కూడా భయపడే ఖరీదయిన వీధి. ఆ వీధిలోని ఇళ్ళన్నీ ప్రత్యేకంగా కట్టించుకున్నట్టుగా ఒకదాన్ని మించి ఒకటి ఉన్నాయి.

అన్నింటిలోకి తల మానికంలా, ప్రతి వారినీ ఇట్టే తనవైపు ఆకర్షించుకునే ఒక మేడ ఆరోజు మరీ ఆకర్షణీయంగా సింగారించుకుంది. అతి సుందరంగా, హృద్యమంగా, ప్రత్యేకంగా, అలంకరించబడిన ఆ మేడ ముందు ఆ వీధిలో ప్రవేశించిన ప్రతి వారూ ఓ రెండు నిముషాలు కాళ్ళు పెద తిరిగినట్టు నిలబడి ఆ మేడలోని మనుషుల పట్ల, వారి ఐశ్వర్యం పట్ల ఓ క్షణం అసూయ చెంది మరీ వెళ్తున్నారు ముందుకి.

అగ్నివర్షం కురుస్తున్న ఆ సమయంలో గేటుకి కుడివైపున గోడ తాలూకు నీడలో ఓ అస్థిపంజరం నిలబడి ఉంది. ఆ అస్థిపంజరానికి సింపుల్‌గా అలంకారాలు కూడా ఉన్నాయి. నలుపో, తెలుపో, కాషాయరంగో కూడా తెలీని ఓ పంచ కట్టుకుని ఉంది. చొక్కాలేదు. చిన్నగావంచా మడతపెట్టి భుజాల చుట్టూ ఉంది. గడ్డం బాగా పెరిగి ఉంది. నెత్తిన చిన్న పిలక. వంటిన ఉన్న జంధ్యం వదులుగా పడుతూ నడుం వరకూ వేలాడుతోంది. చిన్న ఖాకీసంచీ తన యావదాస్తీ అందులోనే ఉన్నంత భద్రంగా చంకలో ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే, ద్వాపరయుగం నాటి కుచేలుడిని చూడలేదని ఎవరైనా దిగులు పడుతుంటే ఈ ఆకారం చూసి తృప్తి పడవచ్చు.

కదిలే ఆ అస్థిపంజరం పేరు భైరవశాస్త్రి. గేటు నుంచి ఇంటి వరండా వరకూ గచ్చు చేయబడిన నేలనీ, వెడల్పయిన ఆ బాట కిరుప్రక్కలా ప్రొటెక్షన్లలాగా పెంచబడిన రంగు రంగుల గులాబీ మొక్కల్నీ, పోర్టికోలో ఆగిన ఫియట్ కారునీ, అతి నున్నగా— రెండో అంతస్తు మీద నీటిబిందువు పడితే తిన్నగా నేలమీదకి దిగజారేంత నున్నగా మెరుస్తున్న ఆ ఇంటి గోడల్నీ, కిటికీలకీ, ద్వారాలకీ వేలాడుతున్న ఇంపోర్టెడ్ సిల్క్ పరదాల్నీ చూస్తూ మతి పోయిన వాడిలా నిలబడ్డాడు భైరవశాస్త్రి. అతని ముఖంమీద ద్వారకా నగర వైభవాన్ని మొట్టమొదటిసారిగా చూచిన తర్వాత కుచేలుడికి కలిగిన సంభ్రమం, ఆశ్చర్యం లాంటివి కనపడుతున్నాయి.

భైరవశాస్త్రి గేటు లోపల జరుగుతున్న సందడిని గమనించసాగాడు. గేటు నుంచి మేడ వరకూ గల ఆవరణంతా పందిరివేసి ఉంది. పందిరికి లోపల తెల్లటి చాందినీ కట్టి రకరకాల రంగు కాగితాలతో తయారుచేసిన బుట్టలతో అలంకరించారు. లోపలి నుంచి మంగళ వాద్యాలు వినపడుతున్నాయి.

ఎదురుగా ఉన్న మేడ ముందు కూడా పందిరివేసి అలంకరించారు. ఆ ఇంటికీ, ఈ ఇంటికీ మనుషులు హడావిడిగా తిరుగుతున్నారు.

ఇంతలో గేటు ముందు తెల్లని అంబాసిడర్ వచ్చి ఆగింది. రెండుసార్లు విసుగ్గా హారన్ మ్రోగింది. తోటమాలి పరిగెత్తుకుంటూ వచ్చి గేటు బార్లా తీసాడు. కారు రయ్‌మని లోపలికి దూసుకు పోయింది.

ఆగిన కారులోంచి వెడల్పాటి జరీ అంచున్న ముదురాకుపచ్చ రంగు చీర కట్టు

కుని మెడలో రవ్వల నెక్లెస్‌తో, అందమైన హెయిర్ స్టైల్‌తో, అంత ఎండలో వచ్చినా కించిత్తు కూడా వాడకుండా అప్పుడే తయారయినంత ఫ్రెష్‌గా ఉన్న అలంకరణతో ఆ ఇంటి యజమానురాలు, మాలతీదేవి దిగింది.

కారు చూడగానే లోపలినుంచి పరిగెత్తుకుంటూ వచ్చిన నౌకర్లు కారు డిక్కీలోంచి ఏవేవో పెద్ద పెద్ద పాకెట్లూ, బుట్టలూ లోపలికి మోస్తున్నారు.

అందమైన పట్టు పరికిణీ జాకెట్టూ వేసుకుని బాబ్డ్ హెయిర్‌తో ఏపిల్ పండులా ఉన్న పదహారేళ్ల అమ్మాయి— మాలతీదేవి కూతురు— కవిత పరిగెత్తుకుంటూ వచ్చింది. మాలతీదేవి చెయ్యిపట్టుకుంటూ బుంగమూతితో అంది—

"ఏమిటి మమ్మీ? ఇంత ఆలస్యం? ఇక్కడింత హడావిడి పెట్టుకుని ఇవాళ కూడా క్లబ్‌కి వెళ్ళకపోతేనేం? . బజారెళ్ళి నాకివ్వాల్సిన సామాన్లు తెస్తానన్నావుగా?... టైము అప్పుడే రెండయిపోయింది. పెళ్ళివారు వచ్చేస్తారు కూడా. నువ్వు లేకపోతే ఎలాగ? అప్పుడే కాఫీ పంపించమని నీరజ కబురు చేసింది."

మాలతీదేవి నవ్వింది. "డోంట్‌వర్రీ బేబీ! ఏ పనిమీదే బజారెళ్ళాను వాళ్ళకివ్వాల్సిన బట్టల్లో ఏదో చెప్పటం మర్చిపోయాడు పురోహితుడు. అందుకు అర్జెంటుగా మీటింగ్ నుంచి అలా బజారెళ్ళిపోయాను. అయినా రాత్రి ఏడుగంటలకి కదమ్మా ముహూర్తం పెట్టించారు? ఇప్పటినుంచే ఎందుకు హడావిడి?" కూతురి భుజం మీద చెయ్యేసి లోపలికి తీసికెళ్తూ అంది.

మాలతీదేవి వెనకాతలే చేతిలో క్యాష్ బాగ్, ఓ చిన్న నోట్‌బుక్ పట్టుకుని ఆవిడ సెక్రటరీ దిగాడు. బుక్‌లోంచి ఏదో లిస్టు బయటికి తీసి రాసినవన్నీ తెచ్చామా! తెచ్చినవన్నీ లోపలికి వెళ్తున్నాయా? లేదా?... అని జాగ్రత్తగా చూస్తున్నాడు. ఏది మర్చిపోయినా అందరి ముందూ పట్టుకుని దులిపెయ్యటమే కాకుండా మళ్ళీ బజారు పరిగెట్టిస్తుంది మాలతీదేవి. సిటీబస్సుకి డబ్బులు కూడా ఇవ్వదు. స్వగతంలో అనుకొన్నాడు సెక్రటరీ.

భైరవశాస్త్రి మెల్లగా అడుగులో

## పెళ్లి

అడుగు వేసుకుంటూ సెక్రటరీ దగ్గరికెళ్ళి నమస్కారం పెట్టాడు.

సెక్రటరీ పక్కకి తిరిగి చూసి, "నువ్వటయ్యా? మళ్ళీ వచ్చావా? అమ్మగారిని కలుసుకున్నా ఏం లాభం లేదని చెప్పానా? పొద్దుటి నుంచీ ఈ ఎండలో కూర్చున్నావా? మాది ధర్మసంస్థ కాదయ్యా బాబూ! అసలే ఇక్కడ పీనుగులా ఉన్నావు!" కొట్టినట్టే చెప్పాడు.

భైరవశాస్త్రి సెక్రటరీ రెండు చేతులూ పట్టుకున్నాడు; "బాబ్బాబు! అలాగనకండి. పిల్లల కలవాడిని నా దగ్గిర పైసా కూడా లేదు. ఇక పెళ్లి ఏం చేయగలను? ఎవరో

### ఎప్పుడు?

ప్రేమ కవిత్వం రాసుకొచ్చాడు
పెళ్ళి చేసి పంపించాను—
ఆకలి కవిత్వం రాశాడు ఆపిదప
అన్నానికి ఏర్పాటు చేశాను—
బూతు కవిత్వం రాశాడు కసిగా
బుద్ధి చెప్పి పంపించాను—
విప్లవ కవిత్వం వినిపిస్తున్నాడిప్పుడు
వింటూ కూర్చున్నాను—
తూర్పు— సూర్యుడూ
తుపాకీల చప్పుడూ
పదాలు 'మార్పు' తెచ్చేదెప్పుడు?
కథలు సుఖాంతమయ్యేదెప్పుడు?

— నాగభైరవ కోటీశ్వరరావు

మీ బోటి ధర్మాత్ములు కట్నం లేకుండా చేసుకుంటానన్నాడు. ఎంత తక్కువగా చూసుకున్నా పెళ్లి ఖర్చులకి ఓ వెయ్యన్నా ఉండాలి. బాబూ! మీ బోటివాళ్లు దయ తలచకపోతే మాకు దిక్కెవరు?... ఒక్కసారి అమ్మగారితో చెప్పండి."

సెక్రటరీ పొద్దుటి నుంచీ చాలాసార్లు ఈ కథ విన్నాడు. సెక్రటరీ మనస్సు భైరవశాస్త్రి వాడిపోయి పీక్కుపోయిన మొహం, గుంటలు పడి లోతుకుపోయి జాలితో నిండిపోయిన కళ్ళూ చూసేసరికి ఒక్క సెకెండ్ హృదయం కదిలింది. ఆ రోజే తన జీతం ఇచ్చింది మాలతీదేవి. సెక్రటరీ జేబులో చెయ్యి పెట్టి డబ్బు తీశాడు. అప్పులు పోగా గోరంత మిగిలాయి. రెండు రూపాయలు తీసి భైరవశాస్త్రి చేతిలో పెట్టాడు.

భైరవశాస్త్రి అక్కడినుంచి కదలలేదు. "బాబూ! అమ్మగారితో చెప్పు. చల్లని తల్లులు. ఓ యాభయ్యో అరవయ్యో ఇస్తే ధన్యుడిని బాబూ! పై వీధిలో ఎవరో చెప్పారు. ఇక్కడి వారంతా చాలా డబ్బుగల వాళ్ళనీ... బాగా సాయం చేస్తారనీ ...చెప్పారు. ఒక్కసారి అమ్మగారితో చెప్పండి."

ఆ మాటలు విన్న సెక్రటరీ కళ్ళల్లో వేళాకోళం, హాస్యం మిళితమైన భావం కదిలింది. "చెప్తే వినవేమయ్యా పిచ్చి బామ్మడా! అమ్మగారు నీతో మాటాడరు. లోపలికి పంపించినందుకు నన్నూ, వచ్చినందుకు నిన్నూ బయటికి తరిమేస్తారు. పద, పద!"

భైరవశాస్త్రి వదలేదు: "బాబ్బాబు! అలాగనకు. చచ్చి నీ కడుపున పుడతాను. ఇవి చేతులు కావు. నీకంటే పెద్దవాడిని. నన్ను క్షమించి ఆవిడతో చెప్పు."

"ఏం పిచ్చి బెమ్మడివయ్యా! సరే పద!"

భైరవశాస్త్రి సెక్రటరీ వెనకాతల లోపలికి వెళ్ళేసరికి మాలతీదేవి మధ్య సోఫాలో కూర్చుని ఉంది. ఆవిడ పక్కనే కవిత కూర్చుని హడావిడిగా పెళ్ళివారికి జరగవలసిన మర్యాదల గురించి అడుగుతోంది.

పైనుంచే చూసి మతి పోగొట్టుకున్న భైరవశాస్త్రికి ఇంటిలోపల చూసేసరికి స్వర్గంలో అడుగు పెట్టినట్టుగా అనిపించింది.

అడుగేస్తుంటే పాదం జారిపోతూ, నగిషీలున్న వాళ్ళ నీడలు కనిపిస్తున్న మొజాయిక్ ఫ్లోరింగూ, నున్నగా మెరుస్తున్న ఆకుపచ్చని గోడలూ, షోకేస్‌లో అమర్చబడిన అందమైన బొమ్మలూ, హాలుకి నాలుగు మూలలా అందం కోసం పెట్టబడిన కంచు బొమ్మలూ, వాటికి చేసిన ఖరీదైన అలంకరణా, చూసేవారికి వెంటనే ఒక్క నిముషమైనా కూర్చోవాలనిపించే మెత్తని సోఫాలూ... ఇవన్నీ చూస్తూంటే సినిమాలు ఎప్పుడూ చూడని భైరవశాస్త్రికి సినిమా లాగా అనిపించింది. అసూయపడటం చేతకాని భైరవశాస్త్రి

**వనితలకు మనవి**

కొత్తరకం వంటలు
క్లుప్తంగా వ్రాసి పంపితే
త్వరగా పరిశీలించ వీలు —సం.


హస్తప్రయోగము • నపుంసకత్వము

**సెక్సు హాస్పిటల్**



దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U.(CEYLON) R.A.M.P
గవర్నరుపేట, మ్యూజియంరోడ్, విజయవాడ-2 (A.P.)

ముఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

VTS/P/84

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యుల వారి
**జీవామృతం**
1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

సర్కార్ ఇంజనీరింగ్ కాలేజి
మచిలీపట్నం—521001,
ఆంధ్రప్రదేశ్.

ప్రభుత్వముచే బి.ఇ. డిగ్రీకు సమానముగా గుర్తింపబడిన ఎ.ఎం.ఐ.ఇ. సెక్షన్ ఎ.బి. పరీక్షలకు అప్రెంటిస్‌షిప్, ప్రాక్టికల్, ట్రెయినింగ్, థియరటికల్‌తో సమగ్ర శిక్షణ ఇచ్చే పేరుపొందిన కాలేజి. కనీస అర్హత ఇంటర్ ఎం.పి.సి. ప్రాస్పెక్టసు, అప్లికేషన్ ఫారంలకు ఐదు రూపాయలు ఎం.వో. చేయండి.

పునఃప్రారంభము **21-7-80**

ఎన్. టి. జ్ఞానప్రకాశం,
ఎం. ఇ. ఎం. ఐ. ఇ.
ప్రిన్సిపాల్.


# పెళ్లి

నోరుతెరిచి, కళ్లు విప్పార్చుకుని అన్నీ వింతగా చూస్తున్నాడు. గత స్మృతిలో పంచరంగుల స్వప్నంలో మేలుకొన్నట్లు విభ్రమంగా ఉందతనికి.

మాలతీదేవితో చెప్పమని అంతగా సెక్రటరీని వేధించి తీరా ఆవిడ దగ్గరికి వచ్చేసరికి ఏం మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో అర్థం కాలేదు భైరవశాస్త్రికి. తను యాయవారం చేసుకునే ఇళ్ళు తప్ప మిగతా ప్రపంచం ఎలా ఉంటుందో తెలీని భైరవశాస్త్రికి మాలతీదేవికి తన సమస్య ఎలా చెప్పాలో బోధపడ లేదు.

సెక్రటరీ భైరవశాస్త్రి గురించి మాలతీదేవికి చెప్పాడు.

మాలతీదేవి అనవసరమైన విషయం వింటున్నట్లు మొహం పెట్టింది.

"అబ్బా! ఏం మనిషివయ్యా సెక్రటరీ? ఇలాంటి వాళ్ళు చెప్పింది నమ్మటమే కాకుండా నా దగ్గరికి కూడా తీసు కొచ్చావా? డబ్బుండాలేగాని ఏదో వంకచెప్పి పుచ్చుకోవటానికి వస్తూనే ఉంటారయ్యా! వెళ్ళు! వెళ్ళు! వెనక్కి పంపించెయ్యి."

"అమ్మా! అంత మాటనకండి! నేను చెప్పింది అక్షరాలా నిజం. పూట పూటా యాయవారం చేస్తే కాని గతి లేనివాణ్ణి. నేను కూతురి పెళ్ళి ఏం చేయగలను? మీ లాంటి వారు మమ్మల్ని కటాక్షించకపోతే మాకేం దారి తల్లీ! దయ చూపించండి."

మాలతీదేవి చిరాగ్గా చూసింది. "ఏమిటయ్యా నీ గోల! పిల్లల్ని కనడం నీవంతు. పెళ్ళి చేయించటం మావంతూ నన్నమాట. అంత గతిలేని వాడివి పెళ్ళి చేయటం మానెయ్యరాదూ?" కటువుగా అంది.

భైరవశాస్త్రి జాలిగా అన్నాడు— "అంతమాటనకండమ్మా!... పేదవాడ్నైనా పిల్లలకి పెళ్ళి చేయాలనీ, పిల్లలు సుఖంగా ఉండాలన్న కోరిక ఉండదా అమ్మా?... మీరూ పిల్లలు గలవారు. మీరు నా మనసు నర్థం చేసుకోండమ్మా! మీకు తోచినంత ఇవ్వండమ్మా!" అన్నాడు బతిమాలుతూ.

వదలకుండా బంకలా పట్టుకున్న భైరవశాస్త్రిని చూస్తే కోపం వచ్చింది మాలతీదేవికి. ఒకవైపు విడిదికి వెళ్ళాలని కూతురు పేచీ పెడ్తోంది.

"సెక్రటరీ! ఎక్కడ దొరికాడయ్యా ఈ అనుదంగాడు నీకు? ఇలాంటి వాళ్ళ నెవర్నీ లోపలికి రానియ్యద్దని ఎన్నిసార్లు చెప్పాను నీకు? బయటికి పంపించెయ్యి." సోఫా లోంచి లేచింది మాలతీదేవి.

భైరవశాస్త్రి కాళ్ళమీదపడిపోయాడు. "అమ్మా! డబ్బుగల మారాజులు. మీకు తోచినంత సాయం చేయండి. కనికరించం డమ్మా! ఈ పెళ్ళి చేయలేకపోతే ఆత్మ హత్య చేసుకోవాలి, తప్ప గత్యంతరం లేదు. రక్షించండి" అంటూ కళ్ళనీళ్ళు పెట్టు కున్నాడు.

ముట్టుకుంటే భైరవశాస్త్రి దరిద్రం తన కంటుకున్నట్టుగా మాలతీదేవి రెండు పాదాలూ వెనక్కి లాక్కుంది. మొహం చిట చిట లాడిస్తూ బ్యాగ్‌లోంచి అర్థ రూపాయి కాసు తీసి భైరవశాస్త్రి మీదికి విసిరేసింది.

అంత పెద్ద మేడ గల ఇల్లాలి మనసు ఆ చిన్న కాసులో చూసిన భైరవశాస్త్రి తెల్లబోయాడు.

వెనక్కి తిరిగి మేడ మెట్లు ఎక్క బోతున్న మాలతీదేవిని, "అమ్మా" అంటూ అతి దీనంగా పిలిచాడు భైరవ శాస్త్రి. ఆ పిలుపుకి ఆ మేడ పునాదుల్లో నిద్రపోతున్న మానవత్వానికి మెలుకువ రాలేదు.

"నే చెప్పలేదుటయ్యా! వినిపించుకో లేదు నువ్వు! స్వంతంగా అనుభవిస్తే కాని మీలాంటివారికి అర్థం కాదయ్యా! పదు ...పదు...బైటికి, మళ్ళీ అమ్మగారు కనక వస్తే బైటికి తోయించేస్తారు. పద! పద!" అంటూ సెక్రటరీ భైరవశాస్త్రి వీపుమీద చెయ్యేసి బైటికి తోసుకెళ్ళిపోయాడు.

పోర్టికో ఇవతల ఎండలో నిలబడిన భైరవశాస్త్రికి తీరని ఆశాభంగంగా అనిపించింది. ఆ ఆశాభంగం ఎంత షాకిచ్చిందంటే ఎంత ప్రయత్నం చేసినా ఒక్క అర అంగుళం కూడా కాలు కదపలేకపోయాడు. ఆ ఇంటి వైభవం, పూలతోటా, ఇంపాలా కారు అన్నీ చూసి తను మోసపోయినట్టుగా అనిపించింది.

(44వ పేజీ చూడండి)

డా॥ ప్రి.వి.కె. రావ్ B.A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్‌స్పెషలిస్ట్.



వివాహము పొందదా వేయ నవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్కలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి.
ఫోన్: 700 — 1010



తెలుగు పుస్తకములు

దైవ ఆరాధనలు ........ రూ.15
జీవిత సాధన రహస్యాలు ........ రూ.10
మంచి మంచి హాస్యకథలు ........ రూ. 9
దాంపత్య రహస్యాలు ........ రూ.10
కామ సూత్రాలు ........ రూ.10
ప్రకృతి వైద్యము (అస్థిరోగములకు). రూ.16
గర్భ నిరోధక మార్గాలు (బొమ్మలతో). రూ.10
స్వప్న వివరాలు (గూఢ అర్థాలతో) రూ. 9
సంపాదన మార్గాలు (చిన్న పరిశ్రమలు) రూ.10
500 రోగములకు నివారణకు మందులు .. రూ.30
* పుస్తకములకు పోస్టేజీ ఉచితం
అడ్వాన్సు రూ. 2. MO పంపిన వారికి VPP పంపబడును.
ఉషా బుక్ సెంటర్
గాంధీనగరం, తాడేపల్లిగూడెం-1 A.P


# పెళ్ళి

(18వ పేజీ తరువాయి)

అప్రయత్నంగా అతని చూపు కారు గరేజ్‌లో గొలుసుతో కట్టేసిన కుక్క మీద పడింది. లావుగా, ఆరోగ్యంగా, దృఢంగా, సింహంలా ఉందది. తన పిల్లల్ని అంత ఆరోగ్యంగా భైరవశాస్త్రి ఏనాడూ చూడలేదు.

అసూయ తెలియని భైరవశాస్త్రి మనసులో సన్నగా మంట లాంటిది రేగింది.

ఇంతలో హఠాత్తుగా బాండ్ వినిపించింది. మేళ తాళాలతో పెళ్ళివారికి మధ్యాహ్నం టిఫిన్ బయలుదేరింది. రెండు రకాల స్వీట్స్, రెండు హాట్స్‌తో టిఫిన్ విడిదికి బయలుదేరింది— బాండ్ వెనకాతల కవిత పెద్ద పెద్ద జరీ బుటాలున్న నీలం రంగు కంచి పట్టు పరికిణీ అదేరంగు పట్టు జాకెట్టు వేసుకుని వెళ్తోంది. ఆ అమ్మాయి చేయి పట్టుకుని గులాబీరంగు పట్టుచీరతో, ఒంటినిండా రకరకాల రాళ్ళ నగలతో మెరిసిపోతూ మాలతీదేవి కూడా ఉంది.

భైరవశాస్త్రి అలాంటి ఖరీదైన పట్టుబట్టలు క్యాలెండర్లలో దేవతా ఫొటోలకి తప్ప నిజంగా మనుషులు కట్టుకోగా చూడలేదు. కళ్ళు విప్పార్చుకుని ధగధగా మెరుస్తున్న ఆ బట్టల వైపు చూస్తున్నాడు.

బాండ్ మేళం ఎదురింటి మేడలోకి వెళ్ళిపోయింది.

ఈ సందడంతా చూస్తున్న భైరవశాస్త్రికి గొప్పవాళ్ళ పెళ్ళి ఎలా ఉంటుందో చూడాలని కుతూహలం కలిగింది. తనని గేటు దగ్గరికి కూడా రానివ్వరు. ఎలా చూడటం?... ఎలాగైనాసరే దొంగతనంగా చూడాలనిపించింది భైరవశాస్త్రికి.

మెల్లిగా గేటు పక్కనించి సందు చేసుకుని ఎదురింటి మేడలోకి వెళ్ళాడు. పందిట్లో చాలామంది ఉన్నారు. అందరూ ఖరీదైన మనుషులే. డబ్బు తెచ్చిన హోదా, నిశ్చింత, ఓ విధమైన అహంభావం ప్రతివారి మొహంలోనూ కనపడుతున్నాయి. అందరూ చలాకీగా తిరుగుతూ హుషారుగా మాట్లాడుకుంటున్నారు.

ఇంటిముందున్న తోటలో అశోకచెట్టు దగ్గర నిలబడి అందర్నీ పరకాయించి చూస్తున్న భైరవశాస్త్రికి పెళ్ళికొడుకెవరో అర్థం కాలేదు.

కాఫీ ఫలహారాలయ్యాక ఆడపెళ్ళివారు మళ్ళీ బాండ్‌తో వెళ్ళిపోయారు.

ముహూర్తం రాత్రి 7.30 కి. సాయంత్రానికే పెళ్ళి మండపం తయారయింది. చిన్న మండపం ముద్దుగా ఉంది. మండపం చుట్టూ మల్లెలు, ఎర్ర గులాబీలు కలిపి కట్టిన దండలు వేలాడుతున్నాయి. మధ్యలో రకరకాల అందమైన పూసలతో తయారు చేసిన బుట్టలున్నాయి. తోటంతా కూడా చెట్ల ఆకుల మధ్య రకరకాల రంగుల్లో విరబూసిన పువ్వుల్లాగా రంగుల బల్బులు అమర్చారు. ఆ వీధి సగం వరకూ రకరకాల డిజైన్లతో బల్బుల తోరణాలు అమర్చారు. దూరం నుంచి చూస్తే, వెల్వెట్ ముఖమల్ తివాసీమీద పేర్చినట్టుగా మంచి ముత్యాలతో, పగడాలతో చాకచక్యంగా కుట్టినట్టుంది.

ముహూర్తం సమీపిస్తోంది. ఆడపెళ్ళి వారింటి నుంచి ఊరేగింపు బయలుదేరింది. పట్టు చీరల గరగరలతో, రాళ్ళ నగల ధగధగలతో, స్త్రీలు పళ్ళాలలో పసుపు కుంకుమ,

## వాయిదాల్లో బ్రతుకు!

పెరుగుతున్న ధరలతో
కొనుగోలు శక్తి పోటీ పడలేక
సామాన్యులు ఆశలతో
రాజీ పడలేక
నిత్యావసర వస్తువులు తప్ప
చీరల నుండి స్టీల్ సామాను దాకా
వాయిదాల వల్ల తెచ్చుకుంటున్నారు.
వాయిదాలపై
ఏనుగునైన కొనవచ్చు.
వస్తువుతెచ్చుకున్నప్పుడు తీపి చేపుతుంది
వాయిదా చెల్లించాలంటె వాంతివస్తుంది
అంతా వాయిదా బ్రతుకులు
ఫాయిదాలేని అతుకులు.


— యస్. యస్. రెడ్డి


సినిమా హీరోలు

ఇప్పుడు తెలుగు సినిమాలలో ప్రముఖంగా నటిస్తున్న పన్నెండుమంది హీరోల సినీ జీవిత విశేషాలుగల పుస్తకం కావాలంటే, 3 రూ.లు. పాత కొత్త నటీనటుల, దర్శకుల, రచయితల, సినీ నిర్మాణ సంస్థల అడ్రసులుగల పుస్తకం కావాలంటే, 2 రూ.లు. ఈ క్రింది అడ్రసుకు మనియార్డరు చేయండి.
వై. కె. మూర్తి,
దాసరివారి వీధి, విజయవాడ—2.


Suvarna


అత్యున్నతమైన
టాంగో®
ఇంటర్నేషనల్
బ్రీఫ్స్ అండ్ బనియన్స్



వెస్టిడ్, రిబ్, ఇజిప్టన్, ఇంటర్‌లాక్
పంపిణీదారులు:
లాల్వాని బ్రదర్స్
సిద్దియంబర్ బజార్, హైదరాబాద్-12

# గాజులబేరం - భోజనానికి సరి

వ్యాపారంలో, పెద్దగా లాభమూ లేకుండా నష్టం లేకుండా, దానిది దానికే సరిపోతూంటే, "గాజులబేరం — భోజనానికి సరి అన్నట్టున్నది మన వ్యాపారం". అంటూండటం వాడుకైంది.

ఈ సామెతకు పార్వతి పెట్టిన శాపమే కారణం.

ఒకసారి పార్వతీదేవికి గాజులు పెట్టుకోవాలనిపించింది. అంతలోనే ఆవీధినాక గాజులసెట్టి వెళ్ళుతుండగా అతడిని పిల్చింది. గాజులసెట్టి లోపలకు వచ్చి గొంగడి పరచి మలారం దింపుకుని, పార్వతికి రకరకాల గాజులు చూపించాడు.

ఒకరకం గాజులు ఆమెకు నచ్చాయి. గాజుల బేరం ఆడుగాడను కాబట్టి బేరం వేయకుండానే, గాజులు తొడిగించుకున్నది. డబ్బు తెచ్చి ఇవ్వటానికి లోనికెళ్ళింది. తన వద్ద డబ్బులేదు భర్త పరమేశ్వరుడా ఇంట్లో లేడు. ఎక్కడికి వెళ్ళాడో, ఎప్పుడొస్తాడో, ఆమెకు తెలియదు. భర్త తిరిగి రావాలి, గాజులసెట్టికి డబ్బులివ్వాలి. "ఆయన ఇప్పుడే వస్తారు, డబ్బు ఇస్తా..." నని గాజులసెట్టిని కూర్చోబెట్టింది.

భోజన సమయం అవుతూంది. "పాపం సెట్టికి భోజన సమయమేగా... ఎలాగూ వంటచేయాలిగా.. కొంచెం ముందుగా వంట చేస్తే గాజులసెట్టికి బాగుంటుంది"నుకొని వంటింటిలోకి వెళ్ళింది. భర్తకు భోజనం పెట్టకుండా సెట్టికి భోజనం పెట్టుగూడదేమోననే అనుమానం వచ్చింది పార్వతీదేవికి.

"ఎందుకొచ్చిన గొడవ... కావలసిన సామానులిస్తే అతడే వంటచేసుకుంటాడు" ని సమాధానపడుకుని స్వయంపాకానికి కావలసిన సకల సామానూ తీసుకొచ్చి సెట్టి ముందుపెట్టి. వంటచేసుకుని భోజనం




చేయమన్నది. "వంటచేసుకుని, భోజనం చేయటానికి గదిశుభ్రం చేసియిస్తా"నని లోపలకు వెళింది.

గాజులసెట్టి పార్వతి స్వయంపాకానికిచ్చిన సామాను చూచి ఆశ్చర్యపోయాడు. తను తొడిగిన గాజుల ఖరీదుకన్నా రెండింతల ఎక్కువ అవుతుంది ఆ సామాను ఖరీదు. పార్వతి అమాయకురాలనుకున్నాడు. ఆమె భర్త వచ్చి, ఆ సామాను చూస్తే, తనామెను మోసపుచ్చానని విరగతంతాడని తన మర్యాద దక్కదనుకొని, వంటసామానుమూట కట్టుకొని, గాజులమలారం సర్దుకుని, రోడ్డున పడ్డాడు గాజులసెట్టి.

గది శుభ్రంచేసి పార్వతి బైటకొచ్చింది. సెట్టి కన్పించలేదు. గుమ్మంలోకి వచ్చి బైటకు చూసింది. బజారున వెళ్ళుతున్నాడు సెట్టి. పిల్చింది. అతడు విన్పించనట్టుగా తొందరతొందరగా నడచి వెళ్ళిపోతున్నాడు.

తన వద్ద డబ్బు తీసుకోకుండా, తనను ఋణస్తురాలుగా చేసి, సెట్టి వెళ్ళాడని పార్వతి బాధ. ఎంత గొంతు చించుకుపిల్చినా సెట్టి తిరిగైనా చూడలేదు.

పార్వతి అతడికి గర్వమనుకొన్నది. ఆమెకు కోపం వచ్చింది "ఎనాగటి ఇంతే! గాజుల బేరం- భోజనానికి సరి" అని శపించింది.

ఆనాటినుండీ, పార్వతి శాపం తగలటంవల్ల గాజులసెట్టి ఎంతజాగ్రత్తగా గాజులు తొడిగినా, నగనికంగం చిట్లిపోతుంటాయి. అందువల్ల గాజులబేరం లాభసాటి లేక, వాళ్ళ తిండికి మాత్రమే సరిపోతూంది.

ఆనాడు పార్వతి కోపం కొద్దీ పెట్టిన శాపం గాజులసెట్లకూ సెట్లకూ, మాత్రమేగాక సెట్లుగాని శిష్టులకు కూడా తగిలి "గాజులబేరం భోజనానికి సరి" అన్నట్టు వాళ్ళ వాళ్ళ వ్యాపారాలు అవ్వటం మనకళ్ళెదుటే జరుగుతుందిగా

— పద్మావతి గంగాధర్

కొత్త బట్టలు కట్టుకుని ముత్తైదువలు బయలుదేరారు.

మంత్రాలు చదువుతూ మధ్యలో వదు మున్న పరోహితుడు అది మాలతీదేవితో నవ్వుతూ అన్నాడు, "అమ్మా! ఈ పసుపు కుంకుమ వగైరా పెట్టిన పళ్ళాలు మగ పెళ్ళివారికే చెందుతాయి. ఆ ప్రయత్నం మీదే ఉన్నారు కదా! మళ్ళీ తర్వాత అయ్యో మాకు తెలీదే అంటారేమో! మీరు అన్నీ లాంఛనంగా పద్ధతి ప్రకారం జరిపించమన్నారు కనక గుర్తు చేస్తున్నాను."

"మరేం ఫరవాలేద"న్నట్టు తలాడించింది మాలతీదేవి.

ఊరేగింపు మంటపందాకా వచ్చి ఆగిపోయింది. మంటపం చుట్టూ చిన్నా పెద్దా అందరూ మూగిపోయారు. పదడుగుల దూరంలో ఉన్నవారికి మంటపంలో ఏం జరుగుతున్నదీ తెలియటం లేదు. పెళ్ళి తతంగం మొదలయింది.

ఆడపెళ్ళివారు పెళ్ళికొడుక్కి లాంఛనంగా వెండి చెంబు, వెండి పళ్ళెం, పట్టు బట్టలు చదివించారు. అన్నీ పద్ధతిప్రకారం జరుగుతున్నాయి. పందిట్లో అందరికీ గోల్డ్‌స్పాట్ ఇస్తున్నారు. ఒకడు బాంధ్యీ లడ్డూ, తాంబూలం ఉన్న పాకెట్లు అందరికీ పంచుతున్నాడు. అందరి ముఖాల్లోనూ చిరునవ్వులే.

పెళ్ళి ముగిసింది. మగపెళ్ళి వారందరికీ బట్టలు పెట్టారు. అతిథులందరికీ అనేకరకాల పిండి వంటలతో, పాయసంతో మృష్టాన్నభోజనం లభించింది.

దూరంగా నిలబడి పెళ్ళి సందడంతా గమనిస్తున్న భైరవశాస్త్రికి ఒక్కసారి గొప్పనాళ పెళ్ళికొడుకునీ, పెళ్ళికూతుర్నీ చూడాలనిపించింది.

మంటపం దగ్గర జనం పల్చబడ్డారు. ఉన్న కొంచెంమంది మధ్యనుంచీ వంగి చూశాడు భైరవశాస్త్రి.

పెళ్ళికొడుకూ, పెళ్ళికూతురు స్థానంలో అందంగా పట్టుబట్టలతో, బుల్లి బుల్లి నగలతో సుందరంగా అలంకరింపబడిన రెండు చందనపు బొమ్మలున్నాయి!!